మోసాల కాంగ్రెస్‌ను నమ్మొద్దు

- 60 ఏళ్లు ఆ పార్టీతో అరిగోసపడ్డం
- బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి
- రాజకీయ బ్రోకర్లను తరిమికొట్టాలి
- కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీ ఇవ్వాలి
- పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపు

కోతులబాద్‌లో మంత్రి ఎర్రబెల్లికి ఘన స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

తిరుమలగిరిలో బోనమెత్తిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి రూరల్, నవంబర్ 26: ఆరు దశాబ్దాల పాలనలో దేశాన్ని, తెలంగాణను అన్ని రంగాల్లో నిర్లక్ష్యానికి గురిచేసిన కాంగ్రెస్ పార్టీ నేతల మాటలను ప్రజలు నమ్మొద్దని బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చి నిరంతర ఉచిత విద్యుత్ ఇస్తున్న బీఆర్ఎస్ కావాల్నా.. లేక 3 గంటల కరెంట్ ఇస్తామంటున్న కాంగ్రెస్ కావాల్నా.. ప్రజలు ఆలోచించాలని ఆయన సూచించారు. ఆదివారం మండలంలోని కోతులబాద్, అయ్యంగారిపల్లి, తిరుమలగిరి, ముత్తారం, తొర్రూరు(జే), రాఘవపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లికి ఆయా గ్రామాల ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మహిళలు బతుకమ్మలు, బోనాలు, డప్పు చప్పుళ్లతో నీరాజనం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ మోసాల కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మొద్దని సూచించారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. వ్యవసాయానికి 3 గంటల కరెంట్ ఇస్తామని టీ-పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 10 హెచ్‌పీ మోటార్లు రైతాంగానికి ఎవరు కొనిస్తరని ఆయన ప్రశ్నించారు. 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇచ్చే కేసీఆర్ కావాల్నా.. మూడు గంటల కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ కావాలో రైతులు ఆలోచించుకోవాలన్నారు. రాజకీయ బ్రోకర్లను తరిమికొట్టాలని ఆయన కోరారు. 40 ఏళ్లుగా ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్నానని ఎర్రబెల్లి తెలిపారు. కొత్తగా అమెరికా నుంచి వచ్చిన వారికి ప్రజల కష్ట సుఖాలు ఏం తెలుసని ప్రశ్నించారు. నియోజక వర్గ ప్రజలకు ఆపద సమయంలో అండగా ఉన్నానని, కరోనా కష్ట కాలంలో ప్రజలకు సేవ చేశానని గుర్తు చేశారు. సొంత డబ్బులతో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు ద్వారా ఉచితంగా టైలరింగ్‌లో శిక్షణ ఇప్పించి కుట్టుమిషన్లు ఇప్పించానని తెలిపారు. తాను మళ్లీ గెలిచాక అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తానన్నారు. గ్రామాల్లో కోతుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పాలకుర్తి నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేశానని, ప్రజల ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎర్రబెల్లి కోరారు.

ఎర్రబెల్లిని భారీ మెజారిటీతో గెలిపించాలి

దేశంలో ఎక్కడాలేని విధంగా సీఎం కేసీఆర్ రాష్ట్రంలో, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేశారని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. కాంగ్రెస్ నేతల మాయమాటలు నమ్మొద్దని కోరారు. 15 ఏళ్లుగా నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎర్రబెల్లిని మరోసారి ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి, పాలకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్, పీఏసీఎస్ చైర్మన్ గోనె మైసిరెడ్డి, యూత్ ఇన్‌చార్జ్ ఎర్రబెల్లి వినయ్‌రావు, సర్పంచ్‌లు గాదరి యాదమ్మ సోమన్న, ముస్కు రజిత కర్ణాకర్, కల్వల భాస్కర్‌రెడ్డి, నాయిని మల్లారెడ్డి, ఎంపీటీసీలు కోడిశాల యాదగిరి, మడిపెల్లి కౌసల్య సోమయ్య, మడిపెల్లి వేణు, ఉప సర్పంచ్ బక్క నాగరాజు, పసులాది సోమనర్సయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖల అధ్యక్షులు దామెర సోమన్న, కూటికంటి పరశురాములు, రామిరెడ్డి, ఈర్ల రాజు, నల్ల రమేశ్, పెంతల కుమారస్వామి, చింతకింది ఉపేందర్, మాజీ సర్పంచ్ కూటికంటి రాజు శ్రీలత, కూటికంటి నరేశ్, కౌడగాని సుధాకర్, పులి ప్రభాకర్, గొటుకుల సోమనాథం, లొంక మల్లేశం, పసులాది శంకర్, కడుదుల సంపత్, పొన్నాల భాస్కర్‌రెడ్డి, రేగుల నర్సయ్య, మారం యశ్వంత్, చెంచు కర్ణాకర్, రాగం కొమురెల్లి, ప్రతాప్ పాల్గొన్నారు.

పాలకుర్తిలోని సోమేశ్వరస్వామి గుట్టపై వెలుగుతున్న అఖండజ్యోతి

క్షీరగిరిపై అఖండజ్యోతి..

- జ్యోతిని వెలిగించిన ఉత్తరకాశీ పీఠాధిపతి స్వామి స్థితప్రజ్ఞానంద సరస్వతి
- సోమేశ్వరాలయంలో వైభవంగా లక్షదీపోత్సవం

పాలకుర్తి , నవంబర్ 26 : కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఆదివారం రాత్రి పాలకుర్తిలోని సోమేశ్వర లక్ష్మీనరసింహాస్వామి(క్షీరగిరి క్షేత్రం) పై అఖండ జ్యోతి దేదీప్యమానంగా వెలిగింది. వేదపండితుల మధ్య ఉత్తర కాశీపీఠాధిపతి స్వామి స్థిత ప్రజ్ఞానందసరస్వతి ప్రత్యేక పూజలు నిర్వహించి అఖండజ్యోతిని వెలిగించారు. అనంతరం జ్యోతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి సోమేశ్వరుడి ఆశీస్సులు తీసుకున్నారు. హరిహరులు వెలిసిన పుణ్యక్షేత్రంలో కార్తీక మాసోత్సవాలను పురస్కరించుకుని సోమవారం రాత్రి క్షీరగిరి కొండపై అఖండ జ్యోతి భక్తులకు దర్శనమిచ్చింది. దక్షిణ భారత దేశంలో మూడో జ్యోతి పాలకుర్తిలోని క్షీరగిరి క్షేత్రం. కేరళలోని శబరిమలై, అరుణాచల్ ప్రదేశ్‌లోని తిరువన్నామలై తరహాలో చారిత్రాత్మక ప్రాంతమైన పాలకుర్తి కొండపై అఖండ జ్యోతి వెలిగింది. శివుడికి ప్రీతిపాత్రమైన కార్తీక పౌర్ణమి రోజు జ్యోతి వెలగడంతో భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. అఖండ జ్యోతిని తిలకించడానికి ఉమ్మడి వరంగల్, నల్లగొండ జిల్లాలతో పాటు హైదరాబాద్‌తోపాటు సుధూర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ దివ్య జ్యోతి 25 కిలోమీటర్ల దూరంలోని గ్రామాల ప్రజలకు దర్శనమిచ్చింది.

వైభవంగా లక్ష దీపోత్సవం..

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని సోమేశ్వరలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వైభవంగా లక్ష దీపోత్సవాన్ని నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన మహిళలు దీపాలను వెలిగించారు. ఎత్తైన కొండ పై నుంచి 366 మెట్లకు ఇరువైపులా కార్తీక దీపాలు ఏర్పాటు చేయడంతో ఆలయ ప్రాంగణం దేదీప్యమానంగా వెలిగింది. ఇదిలా ఉండగా గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఘాట్‌రోడ్ నుంచి ఎత్తైన శిఖరం వద్ద వరకు భక్తులు వెళ్లి అఖండ జ్యోతిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఏసీ మహేందర్‌కుమార్, దేవస్థాన ఈవో లక్ష్మీప్రసన్న, కొడూరు నర్సింహారెడ్డి , ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

అఖండజ్యోతిని వెలిగిస్తున్న స్వామి స్థితప్రజ్ఞానందసరస్వతి

జీడికల్ రాములోరి ఆలయంలో పూజలు

లక్ష్మీపూజతో స్వామివారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

లింగాలఘనపురం, నవంబర్ 26 : ఉమ్మడి జిల్లాలో మరో భద్రాద్రిగా పేరు గాంచిన మండలంలోని జీడికల్‌లో రాములోరి ఆలయ బ్రహ్మోత్సవాలకు ఆదివారం రాత్రి అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో విష్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవచనం, లక్ష్మీ పూజ నిర్వహించారు. ఆలయ ఈవో శేషుభారతి మాట్లాడుతు జాతరలో కీలకమైన ఎదుర్కోళ్లను ఈనెల 30న నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 1న తిరుకల్యాణాన్ని, 2న దివ్య విమాన రథోత్సవం, 8న చక్రస్నానం నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు. డిసెంబర్ 9న జరిగే పండిత సన్మానంతో జాతర ముగుస్తుందని శేషుభారతి వివరించారు. స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మురళీధరచార్యులు, సిబ్బంది కేకే రాములు, భరత్‌కుమార్, మల్లేశం, ఆలయ మాజీ డైరెక్టర్లు శ్రీశైలం, లింగారెడ్డి, మల్లేశ్, శంకర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

రాములోరి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేస్తున్న వేదపండితులు

కాంగ్రెస్, బీజేపీకి గుణపాఠం చెప్పాలి

- మోసపూరిత వాగ్దానాలు ఇస్తున్నందుకు ప్రజలు ఓడించాలి
- బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి పొన్నాల

రఘునాథపల్లి నవంబర్ 26: ఎన్నికలు రావడంతో ప్రజలను మభ్యపెట్టేందుకు మోసపూరిత హామీలిస్తున్న కాంగ్రెస్, మతోన్మాద బీజేపీ పార్టీలకు ప్రజలు ఓటుతో గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పొన్నాల మాట్లాడారు. ప్రజల ఆకాంక్ష, అమరుల త్యాగాలు, ఉద్యమనేత, సీఎం కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గిన నాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందన్నారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో సీఎం కేసీఆర్ రైతు సంక్షేమం కోసం రైతుబంధు, రైతుబీమా పథకాలు అమలు చేస్తున్నారని, వ్యవసాయానికి ఉచితంగా 24 గంటల నాణ్యమైన కరెంటు అందిస్తున్నారని తెలిపారు. దీంతో రాష్ట్రంలో ఏటా రెండు పంటలు పండించి రైతులు ఆర్థికంగా ఎదుగుతున్నారని ఆయన తెలిపారు. వ్యవసాయంపై అవగాహన లేని టీ-పీసీసీ రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి మూడు గంటలు సరిపోతుందని, సీఎం కేసీఆర్ 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చి రైతులను సోమరులను తయారు చేసున్నారని చెప్పడం అతడి అవివేకానికి నిదర్శనమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో వరి సాగు పెంచడంతో దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ ఎదిగిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో గత తొమ్మిదిన్నరేళ్లలో సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్‌వన్‌గా తీర్చిదిద్దారని వివరించారు. కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం చూసి జీర్ణించుకోలేని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు బీఆర్ఎస్‌పై నిరాధారణమైన ఆరోపణలు చేస్తూ ఓట్లు దండుకోవాలని చూస్తున్నాయని పొన్నాల విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కాని హామీలను ఇస్తున్నదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో బీసీలకు ప్రాధాన్యత లేదన్నారు. బీఆర్ఎస్ బీసీలకు ప్రాధాన్యం ఇచ్చి అనేక చోట్ల వారిని గెలిపించుకుంటున్నదని అన్నారు. బీఆర్ఎస్ ప్రతి కార్యకర్తకు రూ.2 లక్షల బీమా కల్పించిందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇలాంటి బీమా అవకాశం కల్పించడంనలో రేవంత్‌రెడ్డి విఫలమయ్యాడని విమర్శించారు. రేవంత్‌రెడ్డి సీఎం అవుతానని కలలు కంటున్నాడని, అది కలలో కూడా జరగదన్నారు. రేవంత్‌రెడ్డి ఎన్ని ఎత్తులు, జిత్తులు వేసినా ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడానికి ప్రజలు కారు గుర్తు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోకల శవకుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేశ్‌యాదవ్, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వై కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ దాసరి అనిత, మాజీ వైస్ ఎంపీపీ మల్కాపురం లక్ష్మయ్య, కంచనపల్లి సొసైటీ చైర్మన్ చీమలపాటి రవీందర్, నాయకులు తిప్పారపు రమ్య, మూడుధర్మ, భిర్రు అంజయ్య, నూనెముంతల యాకస్వామి, దుబ్బాక హరీశ్‌గౌడ్, బొంగు ఐలయ్య పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మట్లాడుతున్న పొన్నాల లక్ష్మయ్య